రూ. 2. 12 కోట్లు జప్తు

పెద్దపల్లి, మే11:పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో ఇప్పటి వరకు రూ. 2 కోట్ల 12 లక్షల 23 వేల 742 నగదు జప్తు చేశామని, సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ 2 కోట్ల 5 లక్షల 72 వేల 242 విడుదల చేసినట్లు రిటర్నింగ్ అధికారి ముజామ్మిల్ ఖాన్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఆధారాలు సమర్పించని కారణంగా రూ. 6 లక్షల 51 వేల 500 విడుదల చేయలేదన్నారు.

గడ్డివాముకు నిప్పు

ఓదెల, మే 11: జీలకుంట గ్రామ బీఆర్ఎస్ నాయకుడు రవీందర్ గడ్డి వాముకు గుర్తు తెలియని దుండగులు శుక్రవారం అర్ధరాత్రి నిప్పు పెట్టినట్లు తెలిపారు. ఇంటి ముందు ఆరుబయట రవీందర్ కుటుంబ సభ్యులు నిద్రిస్తుండగా దాదాపు ఒంటి గంట కు గడ్డి వాము నుంచి మంటలు రావడం గమనించి మేల్కోని చుట్టు పక్కల వారిని సహాయంతో మంటలను ఆర్పినట్లు పేర్కొన్నారు. గడ్డివాముకు సమీపంలోనే పత్తి పంట, ఇల్లు ఉన్నట్లు తెలిపారు. గ్రామంలో రాజకీయ కక్షసాధింపుతోనే గడ్డివాముకు నిప్పు పెట్టినట్లు బాధితుడు ఆరోపించాడు. ఈ ఘటనను మాజీ ఎంపీటీసీ రౌతు జలపతి, బీఆర్ఎస్ నాయకులు ఖండించారు.

క్వార్టర్ల కౌన్సెలింగ్

గోదావరిఖని, మే 11: సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని శివాజీ నగర్, హనుమాన్ నగర్, గాంధీనగర్‌లో నివసిస్తున్న సింగరేణి ఉద్యోగులకు స్థానిక ఆర్‌సీఓఏ క్లబ్‌లో శనివారం క్వార్టర్ల కేటాయింపుకు కౌన్సెలింగ్ నిర్వహించారు. రోడ్డు వెడల్పు కింద పోతున్న పలు క్వార్టర్లకు స్పెషల్ క్వార్టర్ కౌన్సెలింగ్ ద్వారా వారికి నచ్చిన క్వార్టర్లను కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హౌజ్ అలాట్‌మెంట్ కమిటీ ఎస్ఓటు జీఎం రాంమోహన్, ఏజీఎం లక్ష్మీనారాయణ, సీనియర్ పీఓ హనుమంతరావు పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం

మంథని రూరల్, మే 11: మండలంలోని కాకర్లపల్లికి చెందిన గంప హర్షిత పదోతరగతి లో 10/10 జీపీఏ సాధిచగా శనివారం పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పుట్ట మధూకర్ అమె నివాసానికి వెళ్లి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గంప స్వప్న రవి దంపతుల కుమార్తె హర్షిత పదో తరగతిలో సత్తా చాటడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో మరింతగా రాణించి ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట స్థానిక నేతలు ఉన్నారు.

ఆఖరి రోజూ 'గులాబీ' హోరు

- పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పులకు మద్దతుగా ముమ్మర ప్రచారం
- ఉత్సాహంగా బైక్‌ర్యాలీలు గడపగడపకూ బీఆర్ఎస్ శ్రేణులు
- ఇంటింటికీ వెళ్లి ఓట్ల అభ్యర్థన
- పెద్దపల్లిలో మాజీ ఎమ్మెల్యే దాసరి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ
- మంథనిలో ఉపాధి కూలీలను ఓట్లు అభ్యర్థించిన పుట్ట మధూకర్

రామగిరి: కల్వచర్లలో ప్రచారం చేస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రచారం హోరెత్తింది. ఆఖరి రోజూ కొప్పులకు మద్దతుగా శనివారం గులాబీ శ్రేణులు బైక్‌ర్యాలీలతో హోరెత్తించాయి. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించాయి. కాంగ్రెస్, బీజేపీని నమ్మవద్దని, కారు గుర్తుకు ఓటేయాలని కోరాయి. పెద్దపల్లి, సుల్తానాబాద్, ఎలిగేడులో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మంథనిలో పుట్ట మధూకర్ ప్రచారంలో పాల్గొని పార్టీలో జోష్ నింపారు.

కాంగ్రెస్ అబద్ధపు హామీలను నమ్మద్దు

పెద్దపల్లి, మే11: 'కాంగ్రెస్ అబద్ధపు హామీలను నమ్మి మోసపోవద్దు..హస్తం గుర్తుకు ఓటేస్తే ఒరిగేదేమీలేదు..తెలంగాణ గళం పార్లమెంట్‌లో వినపడాలంటే కారు గుర్తుకు ఓటేయాలి.' అంటూ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్‌రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి పరితపించే బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. శనివారం జిల్లా కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ తీశారు. ఈసందర్భంగా దాసరి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి ఓటేసి తప్పు చేశామనే భావన ఓటర్లలో కన్పిస్తుందన్నారు. 100 రోజుల్లో 6 గ్యారెంటీలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 5 నెలలు దాటినా అమలు చేయలేదని ఆక్షేపించారు. ఇది మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభు త్వం కాదనే విషయం ప్రజలకు అర్థమైందన్నారు.

రెపరెపలాడిన గులాబీ జెండా..

పెద్దపల్లి పుర వీధుల్లో గులాబీ జెండా రెపరెపలాడింది. కూడళ్లన్నీ గులాబీమయమయ్యాయి. కొప్పులకు మద్దతుగా మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ తీశారు. యువకులు వాహనాలకు గులాబీ జెండాలను కట్టుకొని వీధుల్లో కలియదిరిగారు. 'జై తెలంగాణ..జై కేసీఆర్..' నినాదాలతో హోరెత్తించా రు. రైల్వే స్టేషన్ సమీపంలో బైక్ ర్యాలీని దాసరి మనోహర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. హనుమాన్ ఆలయం, టీచర్స్ కాలనీ, శివపురి కాలనీ, చీకురాయి రోడ్, రంగంపల్లి, సుభాష్ నగర్, జెండా చౌరస్తా, పెద్ద మసీదు, అమర్ నగర్, అయ్యప్ప ఆలయం, శాంతినగర్ హనుమాన్ టెంపుల్ మీదుగా ప్రభుత్వ ఐటీఐ కాలేజీ వరకు ఈ ర్యాలీ సాగింది. ర్యా లీలో బీఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ, మండల అ ధ్యక్షులు ఉప్పు రాజ్‌కుమార్, మార్కు లక్ష్మణ్, కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, ఈరబోయిన శ్రీనివాస్, రేవెల్లి స్వామి, కార్తీక్, నాయకులు బండారి శ్రీనివాస్, మొబిన్, కొయ్యడ సతీష్, పెంచాల శ్రీధర్, పెద్ది వెంకటేశ్, వెన్నం రవీందర్, జుబేర్, నటరాజ్, వైద శ్రీనివాస్, నెత్తెట్ల సతీశ్, జాపతి రాజు, బెక్కం ప్రశాంత్, ఫహీం, కొంతం సురేశ్, బొడ్డుపల్లి రమేశ్, ప్రేమ్, సన్నీ, వునుకొండ సునీల్, ఉప్పు రమేశ్, ఖదీర్, మహేశ్, కోట సమ్మయ్య గౌడ్, అన్వేష్, అదిల్, బాలయ్య, రాజయ్య, సాగర్, శ్రీధర్, గుర్రం అనిల్, షకీల్ ఉన్నారు.

పెద్దపల్లి: 35వ వార్డులో ఓట్లు అభ్యర్థిస్తున్న దాసరి మమత

సుల్తానాబాద్ రూరల్,మే 11: అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చె ప్పాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని కనుకుల, సుద్దాల గ్రామాల్లో శనివారం ముమ్మరంగా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. పలుచోట్ల ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వెంట ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, ఆర్బీఎస్ మాజీ కోఆర్డినేటర్ కాసర్ల అనంతరెడ్డి, నారాయణ, కుమార్‌బాబు, వాసు, ఎల్లస్వామి, కు టమార స్వామి, శ్రీనివాస్, రాజేశం, అశోక్, శ్రీధర్‌రెడ్డి, రమేశ్, రాజేశం, రాజు, శ్రీనివాస్‌రావు, సంపత్, ఐల్లయ్య, శ్రీనివాస్, సదయ్య, సుధాకర్‌రావు, సంపత్‌రావు, రాజయ్య, శంకర్, అనిల్, గంగయ్య, సతీశ్, శ్రీనివాస్ ఉన్నారు.

సుల్తానాబాద్‌రూరల్: సుద్దాలలో ఓట్లు అభ్యర్థిస్తున్న దాసరి

ఎలిగేడు, మే 11: కాంగ్రెస్ అబద్ధపు హామీలను నమ్మి మోసపోవద్దని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. శనివారం ఆయన సుల్తాన్ పూర్, ఎలిగేడు, ధూళికట్ట గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటువేసి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. హస్తం గుర్తుకు ఓటేస్తే అంతా చేటు జరుగుతుందని చెప్పారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు, మాజీ అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, తానిపర్తి మోహన్‌రావు, మాజీ సర్పంచ్ గోపు విజేందర్‌రెడ్డి, సంజీవరావు, న్యాతరి పోచాలు, నారాయణ, మల్లేశం, ప్రవీణ్, కాంపెల్లి సాయినాథ్ ఉన్నారు.

మమతారెడ్డి ఆధ్వర్యంలో..

పెద్దపల్లి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్దపల్లి బల్దియా చైర్ పర్స న్ డా. దాసరి మమతారెడ్డి ఓటర్లను కోరారు. శనివారం పట్టణంలోని 35వ వార్డులో ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈవీఎం బ్యాలెట్ నమూనలో కారు గుర్తును చూపిస్తూ ఓటేయాలని విజ్ఞప్తిచేశారు. ఇక్కడ శ్రీధర్, సాగర్ ఉన్నారు.

పెద్దపల్లిరూరల్, మే 11: పార్లమెంట్ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. ఇం టింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, నాయకులు తంగెళ్ల సంజీవరెడ్డి, పందిల్ల లక్ష్మణ్, చుంచు సదయ్య, రాయిశెట్టి కిషన్, సల్లూబాయ్, వేల్పుల కుమార్ ఉన్నారు.

కొప్పుల ఈశ్వర్ గెలుపు ఖాయం

కాల్వశ్రీరాంపూర్, మే 11: పెద్దపల్లి లోక సభ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు ఖాయమని జేఎన్‌టీయూహెచ్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామివివేక్‌పటేల్ ధీమా వ్యక్తం చేశారు. ఈశ్వర్‌కు మద్దతుగా అంకంపల్లిలో బీఆర్ఎస్ నేతలతో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పదేండ్లలో బీఆర్ఎస్ సర్కారు చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో రెండు పంటలకు సాగునీరందిస్తే, చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగికీ కూడా నీళ్లు ఇవ్వలేదని విమర్శించారు. ఇక్కడ గ్రామ అధ్యక్షుడు గట్టు శ్రీనివాస్, నాయకులు జాగిలపు నర్సింగం, సొల్లూరి శ్రీనివాస్, ఆకుల మల్లయ్య, కంచెన శ్రీనివాస్ ఉన్నారు. కాగా, పెగడపల్లిలో బీఆర్ఎస్ వైమండలాధ్యక్షుడు నూనేటి కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇక్కడ నాయకులు ఈర్ల శ్రీనివాస్, జంగ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, గౌతమ్ రాజేశం, మల్యాల రవి, నూనేటి సదయ్య, పత్తి భాస్కర్‌రెడ్డి, ఎడెల్లి శంకర్, కొంకటి స్వామి, బన్ను ఉన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, మే 11: బాలరాజ్‌పల్లిలో ఈజీఎస్ పని ప్రదేశాల్లో శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, పెద్దపల్లి ఎంపీ కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. పెద్దాపూర్‌లో నాయకులు ముమ్మర ప్రచారం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు సంకెండ్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో హమాలీలు, రైతులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ కుమ్మరికుంట ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, ఏఎంసీ మాజీ చైర్మన్ కంది చొక్కారెడ్డి, నాయకులు ర్యాకం భాస్కర్, కోరుకంటి సంతోశ్, తొగరు శ్రీనివాస్, పూరెల్ల గంగయ్య, కొండపెల్లి కృష్ణమూర్తి, గడ్డమీద శ్రీనివాస్, కల్లెపెల్లి అంజయ్య, ఉయ్యాల వెంకటేశ్, కంకణాల వెంకటేశ్, నల్లాల నరేశ్ ఉన్నారు.

ధర్మారంలో..

ధర్మారం,మే11:పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా శనివారం నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు .ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఈవీఎం లో ఉన్న అభ్యర్థి ఈశ్వర్ రెండో గుర్తు కారుకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా వారు ఈవీఎం నమూనాలతో ప్రజలకు ఓటేసే విధానంపై అవగాహన కల్పించారు. కొప్పుల మంత్రిగా, ఎమ్మెల్యేగా చేపట్టిన అభివృద్ధి పనులను ఏకరువు పెట్టారు. ప్రచారంలో మాజీ ఉపసర్పంచ్ ఆవులత, పార్టీ సోషల్ మీడియా మండలాధ్యక్షుడు దేవి నళినీకాంత్, నాయకులు దేవి రాజేందర్, గంధం తిరుపతి, అమరపల్లి నారాయణ, కాంపల్లి అపర్ణ, మమత ఉన్నారు.

రామగుండంలో గడుప గడుపకూ..

జ్యోతినగర్(రామగుండం), మే 11: పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కోప్పుల ఈశ్వర్ గెలుపు కోసం శనివారం రామగుండం పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు గడుప గడుపకు ప్రచారం చేపట్టారు. 21వ డివిజన్ అంగడీబజార్, ముబారక్‌నగర్, మహబూ బ్‌నగర్‌లో ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, నాయకులు వేణుగోపాల్, కొత్తకొండ రమేశ్, శ్రీనివాస్, సాయి, సాయికృష్ణ, కిరణ్, సతీశ్, జస్వంత్, అశ్వంత్, ప్రశాంత్ ఉన్నారు.

పెద్దపల్లి: బీఆర్ఎస్ బైక్‌ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలి

కమాన్‌పూర్, మే 11: పెద్దపల్లి ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి, కార్మిక పక్షపాతి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల నేతలు కోరారు. శనివారం కమాన్‌పూర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. పార్లమెంట్‌లో ప్రశ్నించే గోంతుక కోసం కొప్పులను గెలిపించాలని కోరారు. సమా వేశంలో నాయకులు బొమ్మగాని అనిల్, మహిళా అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరీ, మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు, మాజీ సర్పంచ్‌లు నీలం సరితా శ్రీనివాస్, తాటికొండ శంకర్, కొండ వెంకటేశ్, ఆకుల గట్టయ్య, కొట్టె భూమయ్య, రాచకొండ రవి, తోట వీరయ్య, ఆకుల బాపు, బొల్లపల్లి శంకర్, నీలం శ్రీనివాస్, చిప్పకుర్తి శ్రీనివాస్, అజయ్, లింగస్వామి ఉన్నారు.

రామగిరి, మే 10: పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని శనివారం ముస్త్యాల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకూ ప్రచారం చేశారు. కరపత్రాలు పంచుతూ ఓట్లు అభ్యర్థించారు. పుట్ట రాజన్న, బాసినేని వినోద, మేఘన రావు, స్వరూప, జనగామ సుక్కమ్మ, రమ్య, సత్యనారాయణ, రేణుక ఉన్నారు.

కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

రామగిరి, మే 11: అబద్ధాల కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఓటర్లకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా మండలంలోని కల్వచర్లలో ప్రచారం చేశారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తేనే కాంగ్రెసోళ్లకు పథకాలు గుర్తుకు వస్తాయని ఎద్దేవా చేశారు. ఎన్నికల తర్వాత సాకులు చెబుతూ వాయిదా వేస్తారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు చేతులెత్తేసిందని దుయ్యబట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు కొల్లగొట్టేందుకు కొత్త నాటాకాలకు తెరలేపారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన సీఎం ఇప్పుడు ఆగస్టు 15కు వాయిదా వేశాడని ఎద్దేవా చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వానిదేనని, వాటికి కొంచెం కొసరు కలిపి ఇస్తామని చెప్పడంతో ప్రజలు నమ్మారని అన్నారు. ఈ ఎన్నికల్లో కొప్పుల ను ఆదరించాలని కోరారు.

ముత్తారంలో భారీ బైక్‌ర్యాలీ

ముత్తారం మే 11: పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చివరి రోజు శనివారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ముత్తారంలో బీఆర్ఎస్ నాయకులు భారీ బైక్ ర్యాలీ తీశారు. పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. అలాగే లక్కారంలో మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్‌రావు, ముత్తారం, లక్కారం గ్రామ అధ్యక్షులు అలువోజు రవీంద్రాచారి, మాదాసి రమేశ్, మాజీ సర్పంచ్ అగ్గిమల్ల సతీశ్, నాయకులు పూదరి మహేందర్, చల్ల సమ్మయ్య, ముస్కె సదానందం, బర్ల కుమార్ ఉన్నారు.

ధర్మారం: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జూలపల్లి : పెద్దాపూర్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు

రామగుండం: ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు


పెద్దపల్లి రూరల్: సబ్బితంలో ప్రచారం చేస్తున్న నాయకులు

కాల్వశ్రీరాంపూర్ : అంకంపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

ముత్తారం : లక్కారంలో బైక్ ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED TEACHERS
jobs Apply Now!
★Primary & High School, All Subjects Teachers, Male & Female Wardens, and Aayas for **NEHA CONCEPT HIGH SCHOOL,** Narsaiahpalli, Mdl: Sulthanabad, Dist: Peddapalli Cell: 9618335684
NTK-311237

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కొప్పుల ఈశ్వర్ గెలువాలని..

- ఆదివరాహస్వామికి కార్పొరేటర్ రజితారవీందర్‌మొక్కులు

ఆదివరాహస్వామి సన్నిధిలో రజితారవీందర్

కోల్‌సిటీ/కమాన్‌పూర్ మే 10: లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలిచేలా అనుగ్రహించాలని రామగుండం 12వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజితా రవీందర్ దంపతులు ఆదివరాహస్వామిని వేడుకున్నారు. శనివారం ఖని ఫైవింక్లయిన్ కాలనీ నుంచి కార్యకర్తలు, మహిళలతో కలిసి కమాన్‌పూర్ మండలంలోని ప్రసిద్ధ క్షేత్రం ఆదివరాహ స్వామి ఆలయానికి చేరుకున్నారు. భారీ ఊరేగింపుగా బయలుదేరి వెళ్లారు. భక్తుల కొంగుబంగారం, కోరిన కోర్కెలు తీర్చే ఆదివరాహ స్వామికి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహి మాన్వితమైన ఆదివరాహస్వామి సన్నిధిలో కొప్పుల ఈశ్వర్ గెలుపును కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి స్నేహలత పరామర్శ

బాధితులను పరామర్శిస్తున్న కొప్పుల సతీమణి

ధర్మారం,మే11:మండలంలోని గోపాల్‌రావుపేటకు చెందిన సింగరేణి రైట్వైర్డ్ కార్మికుడు జంగిలి బక్కయ్య మరణించగా మృతు డి కుటుంబాన్ని కొప్పుల ఈశ్వర్ సతీమణి, ఎల్ఎం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్ పర్సన్ కొప్పుల స్నేహలత శనివారం పరామర్శించారు. ఈనెల 9న ధర్మారంలో కాంగ్రెస్ రోడ్‌షోకు హాజరై వెళ్తుండగా జరిగిన ప్రమాదంలో బక్కయ్య మరణించిన విష యం విదితమే. శనివారం స్నేహలత బాధిత కుటుంబాన్ని పరామర్శించి ట్రస్ట్ తరపున రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆమె వెంట గ్రామ మాజీ సర్పంచ్ జనగామ అంజయ్య, మాజీ ఉప సర్పంచ్ సంకసాని స తీశ్‌రెడ్డి, విండో డైరెక్టర్ భారత స్వామి, ఏ ఎంసీ మాజీ డైరెక్టర్ సందినేని కొమురయ్య, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు పంజాల శ్రీనివాస్, నాయకులు సంకసాని శేఖర్‌రెడ్డి, కొత్తపల్లి హర్షిత తదితరులు ఉన్నారు.

ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

- పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

ర్యాండమైజేషన్‌ను పరిశీలిస్తున్న పెద్దపల్లి ఆర్వో, కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

పెద్దపల్లి, మే11: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మూడో దశ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో ఎన్నికల సాధారణ పరిశీలకుడు రావీశ్‌గుప్తా, అదనపు కలెక్టర్లు జే అరుణ శ్రీ, జీవీ శ్యాంప్రసాద్‌లాల్‌తో కలిసి ఆన్‌లైన్‌లో ర్యాండమైజేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ జిల్లాలోని మూడు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో 840 పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటాయించామన్నారు. రామగుండం పరిధిలోని 260 స్టేషన్లకు 306 బృందాలు, మంథనిలో 290 స్టేషన్లకు 339, పెద్దపల్లి పరిధిలో 290 సెంటర్లకు 342 పోలింగ్ బృందాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెం ట్ పరిధిలో 5 మహిళా, ఒక యూత్, ఒక దివ్యాంగుల పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. సమస్యాత్మక పోలింగ్ సెంటర్లకు మైక్రో అబ్జర్వర్లను కేటాయించినట్లు చెప్పారు. రామగుండం పరిధిలోని ఓ సమస్యాత్మక లోకేషన్‌కు ఇద్దరు, మంథని అసెంబ్లీ పరిధిలోని 47 సమస్యాత్మక లోకేషన్లకు 57 మంది, పెద్దపల్లి అసెంబ్లీ పరిధిలోని 16 సమస్యాత్మక లోకేషన్లకు 20 మంది మైక్రో అబ్జర్వర్లను కేటాయించామని చెప్పారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్‌కు జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ భాషా, మంచిర్యాల, చెన్నూరు బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లకు మంచిర్యాల కలెక్టర్ సంతోష్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడు రావిశ్‌గుప్తా ఆధ్వర్యంలో పోలింగ్ బృందాలు, మైక్రో అబ్జర్వర్లను కేటాయించారు. ఆర్డీవో హనుమానాయక్, డీఈవో డీ మాధవి, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, డీటీ ప్రవీణ్, ఈడీఎం కవిత, ఎన్ ఐసీ సిబ్బంది అజీమ్ ఉన్నారు.

* 12 రకాల ఫొటో గుర్తింపు కార్డులు..

ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 రకాల ప్రత్యామ్నాయ ఫొటో గుర్తింపు కార్డుల్లో ఏదోని ఒకటి చూపి ఓటేయవచ్చని ఆర్‌వో ముజామ్మిల్‌ఖాన్ తెలిపారు. ఆధార్ కార్డు, ఉపాధిహామీ జాబ్ కార్డు, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్‌బుక్‌లు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్‌పీఆర